## జి.ప.

2వ పేజీ తొరవ

ప్రదర్శనకు వచ్చిన జనాన్ని చూస్తే అర్థమై పోతుంది, తెలుగుదేశం పార్టీ ఎంతగా మెలకువతో వుండేది. వందల సంఖ్యలో జనాన్ని సమీకరించడమే బ్రహ్మ ప్రళయంగా కన్పించే పరిస్థితులు పోయి, వేల సంఖ్యలో హాజరైనారు ఆ ప్రదర్శనకు. అందరు తెలుగుదేశం నేతలూ చిత్తశుద్ధిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడమే అందుకు కారణం. అంతమాత్రం ఒద్దిక వారిలో కన్పించడం, ఈ రెండేళ్లలో ఇదే ప్రథమం.

అయితే ఆ పార్టీకి కూడా సమస్యలు తక్కువ కాదు. వారి ప్రధాన సమస్య కూడా అభ్యర్థి నిర్ణయమే. నల్లపరెడ్డి ప్రసన్నకుమారరెడ్డి, కంభం విజయరామరెడ్డి లిరువురూ డబ్బు కారణంగా చూపి, వెనక్కు తగ్గినట్లు కన్పడుతున్నది. దానితో జిల్లా అంతా తెలిసి, పది మందినీ కలుపుక పోగలిగే అభ్యర్థిని వెతికి పట్టడం పెద్ద పనే వారికి. అందులోను అధికారంలో లేరు కాబట్టి, ఎన్నికల ఖర్చును జేబులో నుంచి తీయవలసిందే తప్ప, చందాలు దండడం సాధ్యం కాదు.

ఇటు ప్రచార భారంతో పాటు, అటు ధన ప్రవాహం బాధ్యత కూడా చంద్రమోహనరెడ్డి తన తలకెత్తుకోక తప్పదు. నాలుగు రూకలున్న అభ్యర్థి దొరికితే, ఆ బరువు కొంత తగ్గుతుంది అన్నది ఆయన ఆశ. కానీ ఆ అవకాశం కన్పించడం లేదు. రూకలున్న వాడు అధికార పార్టీ వెంట నడుస్తాడు కానీ, తెలుగుదేశానికి ఎందుకు వస్తాడు?

అమ్మ ఆక్షన్ సేల్ & ఫర్నిచర్స్
Imported Model కాట్స్, బీరువాలు, కలర్ టీవీలు, 5 సీటర్ ఫోమ్ బెడ్ సోఫాసెట్ 3×6, 4×6, 5×6, 6×6 డెక్ బెడ్ మోడల్ కాట్స్ డ్రస్సింగ్ డైనింగ్ కంప్యూటర్ టేబుల్స్ ఐరన్ రాక్స్ ప్రతి ఆదివారం 4గం.కు ఆక్షన్. అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించండి.
రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్డు, నెల్లూరు.
ఫోన్: 2325855, సెల్: 98494 95615

కాంగ్రెస్‌కు సంబంధించి మరొక ఆలోచన కూడా వుంది. ఛేర్మన్ అభ్యర్థి పేరు ప్రస్తావించకుండా జడ్పీటీసీలకు ఎన్నికలు జరిపించి వేసి, ఆ తర్వాత గెలిచిన వారిలో ఒకరిని ఎంపిక చేసుకుంటే పోలేదా అన్నది ఆనం సోదరుల ఆలోచన. అయితే ఆ ప్రతిపాదనకు ఇతర ఎమ్మెల్యేలెవరు కూడా సమ్మతి తెలపడం లేదు. ఛేర్మన్ అభ్యర్థి ఎవరో ముందుగా తెలిస్తే, ఎమ్మెల్యేలలో వున్న వర్గాలను సర్దుకుని, అందరినీ ఒకతాటి మీదకు తెచ్చి, ఎన్నికల సమరం చేసే పరిస్థితి వస్తుంది. లేకుంటే, ఒకరినొకరు వెన్నుపోట్లు పొడుచుకునే ప్రమాదం వుంది. పైగా అందరు ఎమ్మెల్యేలు తమ జేబులో డబ్బుతోనో; లేక తమకు వచ్చే చందాలతోనే ఎన్నిక జరిపేందుకు సుముఖంగా లేరు. ఛేర్మన్ అభ్యర్థి ఎవరో తేలి, ఆయన ఇచ్చే కాసులతో ఎన్నికల సంబరం చేసుకోవాలన్నది వారి కోరిక.

మరొక ప్రక్క సిపిఎంతో ఎన్నికల పొత్తు వుంటుందా లేదా; వుంటే వారితో ఎవరు మాట్లాడాలి, ఏయే స్థానాలు ఇవ్వాలి అన్న విషయంలోను ఒక అవగాహన కల్గడం లేదు కాంగ్రెస్‌వాదులలో. ఏ స్థానం వారికి కేటాయిస్తే ఏ ఎమ్మెల్యే అలిగి కూర్చొంటాడో తెలియదు. సిపిఎంతో ఒద్దిక లేకుంటే చాలా ఇబ్బందులు తప్పవు. ముత్తుకూరు, నెల్లూరు రూరల్, కొడవలూరు, విడవలూరు వంటి స్థానాలలో సిపిఎం ఓట్లు కీలకమౌతాయి. వారు టిడిపితో చేతులు కలిపితే ఈ స్థానాల మీద ఎన్నికల కంటే ముందుగానే ఆశ వదులుకోవచ్చు. అది చివరకొచ్చే సరికి జిప ఛేర్మన్ పదవికే ఎసరు తెస్తుంది. అందువల్ల సిపిఎంతో ఆటలు పీలు కాని పని. అట్లని వారిని కలుపుక పోవడానికి ఎవరు దారి చూపాలి? చిక్కు ప్రశ్న ఇది.

మొత్తం మీద జిప ఎన్నికలలో స్పష్టత ఏర్పడడం లేదు. అయోమయం తొలగడం లేదు. ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అందరినీ పిలిచి కూర్చోబెట్టి మాట్లాడితే తప్ప, పరిస్థితి చక్కబడదు.

## పార్వతమ్మ ఫిర్యాదు

2వ పేజీ కొరవ

రేక భావనలు పెరిగి పోతున్నాయని; అధికారులు ఆ సాకు చూపించి అడ్డదిడ్డంగా అవినీతికి పాల్పడుతున్నారని; ఈ అక్రమ జోక్యాన్ని నివారించకుంటే రేపటి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తన బాధ్యత కాదని తేల్చి చెప్పారట పార్వతమ్మ గారు.

ఆమె ఆవేదన అంతటినీ సావధానంగా విన్న ముఖ్యమంత్రి వారిద్దరినీ తాను పిల్చి మందలిస్తానని హామీ ఇచ్చి పంపారట.

## నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ తొరవ

పదవిలో కొనసాగుతారు.

### హోటల్స్ అసోసియేషన్ వివరణ

'నాన్‌వెజ్‌లో బీఫ్' శీర్షికన గత వారం 'జమీన్‌రైతు'లో ప్రచురితమైన వార్తకు నెల్లూరు జిల్లా హోటల్స్ అసోసియేషన్ వివరణ పంపింది. నెల్లూరులోని ఏ హోటల్‌లోనూ గొడ్డు మాంసాన్ని, పొట్టేలు మాంసంలో కలిపి వంటకాలు చేసి అమ్మడం లేదు. ఈ విధంగా ఏ హోటల్‌లోనైనా తయారు చేస్తుంటే; ప్రజలు తెలియజేస్తే తమ అసోసియేషన్ తగిన చర్యలు తీసుకొంటుందని అధ్యక్షుడు జివి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## అవినీతి నేత

5వ పేజీ తొరవ

చేశారంటే ఆ పార్టీ పరిస్థితి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. పార్టీ దుస్థితి పట్ల క్రియాశీలక కార్యకర్తలు బాధపడుతున్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క స్థానం సంపాదించడం కూడా కష్టమేనంటున్నారు.

సెల్‌ఫోన్ ఉచితం
టాక్ టైమ్‌కు మాత్రమే చెల్లించండి

చెల్లించండి
కేవలం రూ. 1800/-
పొందండి
రూ. 1800/- విలువగల
టాక్‌టైమ్ ఉచితంగా!
2 సం॥లు వరకు
ఎలాంటి రీఛార్జి లేకుండా
ఇన్‌కమింగ్ ఉచితం
RELIANCE Mobile
అథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్
బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 2324423
బాలాజి ప్లాజా, నర్తకి థియేటర్ ఎదురుగా, నెల్లూరు. ఫోన్: 2332178
బాలాజి మొబైల్స్, డైమండ్ స్వీట్‌షాప్ ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు. సెల్: 93966 16166

EK HI DHARAM SBT MANAV SEVA

శుభాకాంక్షలు


వై.ఎస్.కు జ్ఞాపికను అందజేస్తున్న బండి ఆదినారాయణరెడ్డి


బండి ఆదినారాయణరెడ్డి గారు


సేవాభారత్ ట్రస్ట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ Y.S. రాజశేఖర్‌రెడ్డి గారిచే నెల్లూరు జిల్లా రాపూరులో
సేవాభారత్ ట్రస్ట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తేది : 03-06-06 ప్రారంభించబడిన శుభసందర్భాన
పాఠశాల భవన నిర్మాత, సేవాభారత్ ట్రస్ట్ ఛైర్మన్, మా మిత్రుడు
శ్రీ బండి ఆదినారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలతో...

ముచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు
ఓజిలి రాజశేఖర్ రెడ్డి, బెంగుళూరు
దేవిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి, బెంగుళూరు



ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ 5తేది నెల్లూరులో భారీ ప్రదర్శన చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కలెక్టరేట్ వద్దకు పోనివ్వకుండా అడ్డుకొంటున్న పోలీసులు.

## కస్సుబుస్సులు

మొదటి పేజీ కొరవ

వారిని తమ అక్కున చేర్చుకోవాలని తహ తహలాడుతున్నాడు చంద్రబాబు. రాష్ట్ర రాజకీయాలలో ఆయనిప్పుడు ఒంటరి వాడు. బిజెపికి కట్టిన తాళి తెంచిన తర్వాత తోడు లేని కాపురమై పోయింది. ఈ ఎన్నికలలో సిపిఎం ఆయనతో చేతులు కలవడం అంటూ జరిగితే మాత్రం తెలుగుదేశానికి రాజకీయ పునరుజ్జీవనం కలిగినట్లే లెక్క సిపిఎం, టిడిపి కలిసి పోటీ చేస్తే నెల్లూరు, ఖమ్మం, నల్గొండ, కర్నూలు వంటి జిల్లాలు పదింట్లో కాంగ్రెస్ ఇరకా టంలో పడక తప్పదు. టిడిపి ఛేర్మన్ల గద్దె ఎక్కక పోయినా, కాంగ్రెస్‌కు నల్లేరు మీద నడక కాకుండా చూసే అవకాశం లభి స్తుంది.

ఈ నేపథ్యంలో పొత్తు చర్చల కోసం తనతో ఫోన్ చేసిన పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావుతో వెటకారంగా మాట్లాడాడు రాఘవులు. ఎన్నికలయ్యాక చర్చించుకుంటే పోలా అని ఎగతాళి చేశాడు. ఆ మాట తీరు చూసి బిత్తర పోయిన కెకె, వెంటనే సిఎం వద్దకు పరుగెత్తుక వెళ్ళి, పరిస్థితి నివేదించారు. అయితే సిఎం ధోరణిలో మాత్రం మార్పు లేదు. జిల్లా స్థాయిలో తప్ప రాష్ట్ర స్థాయిలో పొత్తు చర్చలు వుం డవు అని తేల్చి చెప్పారాయన. దాని అర్థం జిప ఛేర్మన్ పదవి ఇచ్చేది లేదు అని. ఈ ప్రతిపాదన సిపిఎంకు ఎంతమాత్రం అంగీ కారం కాకపోవచ్చు.

స్థానిక సంస్థల ఎన్నికల పొత్తుల ప్రభావం భవిష్యత్తు రాష్ట్ర రాజకీయాల మీద తీవ్రంగా వుండబోతుంది అన్నది మాత్రం నిజం.

## సంఘి పరువు

మొదటి పేజీ కొరవ

పోవడంతో వీరిద్దరూ కలవడం జరగలేదు.

అమెరికా నుంచి 6తేది రాత్రి తిరిగి వచ్చిన సంఘి, ముఖ్యమంత్రిని కలవడా నికి ప్రయత్నిస్తే వీలు కాలేదట. దానితో ఫ్యాబ్ సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చారాయన. సిఎం రాగానే, ఆయనకు ఎదురు వెళ్ళి, నమస్కారం పెట్టారు. అయితే అది తన కళ్ళలో పడనట్లే నటించి, వెళ్ళి పోయాడు సిఎం. ఈ తిరస్కారానికి బిత్తర పోయిన గిరీష్ సంఘి, అప్పటికీ వదలి పెట్టకుండా మరొకసారి వేదిక పైకి వెళ్ళి, ప్రక్కన నిలబడి మాట్లాడడానికి ప్రయత్నిం చారు. దాన్నీ పట్టించుకోలేదు వైఎస్. ఇదంతా సభలో వున్న ఐఎఎస్ అధికా రులు, ఇతర ముఖ్యులు చూస్తుండడం గిరీష్ సంఘిని మరింత బాధ పెట్టింది. తానెవరో తెలియనట్లే ముఖ్యమంత్రి ప్రవ ర్తించడంతో ఖిన్నుడైన సంఘి మౌనంగా ఆ సభ నుంచి నిష్క్రమించాడు.

తనను విమర్శించే వారి పట్ల, తనపై అకారణంగా ఆరోపణలు చేసే వారి పట్ల ముఖ్యమంత్రి ఎంత కఠినంగా వ్యవ హరిస్తాడో అర్థం చేసుకోవడానికి ఇదొక చిన్న వుదాహరణ మాత్రమే.

SONY Xplod MP3 with 2 YEARS WARRANTY

CAR ZONE

EXTRA FITTING SHOW ROOM

Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.

Ph: 5529991, 2309790, Cell: 94406 91303



Dr.BEZAWADA GOPALA REDDY

WOMEN'S ACADEMY

A College Exclusively for Women

(Affiliated to S.V.University, Tirupati)

Sri Kasturi Devi Vidyalayam Campus, Dargamitta, Nellore. Ph: 2326461, Cell: 9347101780



We need not publicise our unique position in the field of education which is a well known fact.

However the market flaunts the performance which we hesitatingly have to follow suit to reveal our performance which is second to none. We need not speak about the atmosphere, ambience, the spacious laboratories, well seasoned faculty and the activities involved by the students other than academics. Our brand ambassadors are our old students. It is not the quantity alone. It is the quantity of quality that matters.

As per our tradition,
We are **first this year also with 87.8%** result

**Results**

1. Bio-Technology & Statistics .... 100%
2. Zoology & Chemistry .... 97.7%
3. Microbiology .... 93.6%
4. Physics .... 91.7%
5. Mathematics & Computer Science .... 90.3%

**Admissions are in progress**

COURSES OFFERED : (ENGLISH MEDIUM ONLY)

1. Mathematics - Physics - Computer Science
2. Mathematics - Statistics - Computer Science
3. Microbioloby - Zoology - Chemistry
4. Bio-Chemistry - Microbiology - Chemistry
5. Bio-Technology - Zoology - Chemistry

CAMPUS PLACEMENT MISSION THROUGH JAWAHAR KNOWLEDGE CENTRE

- Dr.Bezawada Gopala Reddy Women's Academy has great pleasure that they have been identified by Jawahar Knowledge Centre (JKC) which will come into effect from 6th June 2006
- The Objective of Jawahar Konwledge Centre (JKC) is to promote the Institute ⟺ Industry interaction, Where by the institution can produce readily employable graduates.
- Jawahar Knowledge Centre (JKC) is initiated by Institute for Electronic Governance, under IT & Communications department, Government of Andhra Pradesh

G.V.K. REDDY
*President*

S. RAGHAVA REDDY
*Principal*

J.V. REDDY
*Secretary & Correspondent*

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354. Offset Printing at Zaminryot Press, Nellore.